10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

శనివారం | 14 డిసెంబర్ 2024 | పేజీలు 8

# జైలులోనే అల్లు అర్జున్

- సంధ్య థియేటర్ ఘటనలో ఏ 11గా కేసు నమోదు
- ఉదయం అరెస్టు.. 14 రోజుల రిమాండ్ విధించిన నాంపల్లి న్యాయస్థానం
- చంచల్‌గూడ జైలుకు తరలింపు
- సాయంత్రం మధ్యంతర బెయిలిచ్చిన హైకోర్టు
- నేడు విడుదలయ్యే అవకాశం



**హైదరాబాద్ పెన్ పవర్:**పుష్ప–2 సినిమా ప్రదర్శన సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్‌లో ఈ నెల 4వ తేదీ రాత్రి జరిగిన తొక్కిసలాట వల్ల ఓ మహిళ మృతి చెందిన కేసులో సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్టు, రిమాండ్.. అనంతరం మధ్యంతర బెయిలు మంజూరు పరిణామాలతో శుక్రవారమంతా ఉత్కంఠ నెలకొంది. ఆయనకు తొలుత నాంపల్లి న్యాయస్థానం రిమాండ్ విధించగా.. పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. అనంతరం హైకోర్టు నాలుగు వారాల మధ్యంతర బెయిలు మంజూరు చేసింది. కానీ సంబంధిత పత్రాలు జైలు అధికారులకు రాత్రి 10.30 గంటలకు అందడంతో అర్జున్‌ను శుక్రవారం చంచల్‌గూడ జైల్లోనే ఉంచారు. శనివారం ఉదయం ఆయనను విడుదల చేయనున్నట్టు జైలు అధికారులు తెలిపారు. అర్జున్‌తోపాటు సంధ్య థియేటర్ యజమానులిద్దరికి కూడా మధ్యంతర బెయిలు మంజూరైంది. అర్జున్ రూ.50 వేల వ్యక్తిగత బాండ్‌ను చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్‌కు అందజేయాలని హైకోర్టు ఆదేశించింది. అర్నబ్ గోస్వామి వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర, భజన్‌లాల్ కేసులను ప్రస్తావిస్తూ మధ్యంతర బెయిలు మంజూరు చేస్తున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జువ్వాడి శ్రీదేవి తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. చిత్ర కథానాయకుడు రాబోతున్నందున తగిన బందోబస్తు కల్పించాలంటూ సంధ్య


-2 లో

## కోచ్ ఫ్యాక్టరీ బాధ్యత

# కేంద్రానిదే

- కాజీపేటలో ఏర్పాటు కావాలన్నది తెలంగాణ ప్రజల కల
- రూ.1,800 కోట్ల వెనుకబడిన జిల్లాల గ్రాంటునూ విడుదల చేయాలి
- కేంద్ర మంత్రులు అశ్వినీవైష్ణవ్, నిర్మలా సీతారామన్‌లకు సీఎం వినతి

హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణ ప్రజలు సుదీర్ఘ కాలంగా కోరుకుంటున్న కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుతోపాటు వివిధ రైల్వే ప్రాజెక్టులను సాకారం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆ శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్‌కు విన్నవించారు. రాష్ట్రానికి రావాల్సిన రూ.1,800 కోట్ల వెనుకబడిన జిల్లాల గ్రాంట్లను విడుదల చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. శుక్రవారం ఢిల్లీలో పార్టీ ఎంపీలతో కలిసి ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌తో 40 నిమిషాలపాటు, రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్‌తో 1.15 గంటలపాటు సీఎం సమావేశమయ్యారు. గత రెండు రోజుల్లో మొత్తం ఐదుగురు కేంద్ర మంత్రులను కలిసి, రాష్ట్ర సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు అన్నది తెలంగాణవాసుల కలని, దాన్ని నెరవేర్చాల్సిన బాధ్యత కేంద్రంపైనే ఉందని రైల్వే మంత్రికి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పార్లమెంటులోని రైల్వేశాఖ కార్యాలయంలో కేంద్రమంత్రిని కలిసి వివిధ రైల్వే సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. "కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్నారు. కేంద్రం దానికి బదులు పీరియాడికల్ ఓవర్ హాలింగ్ (పీవోహెచ్) వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఆ తర్వాతా కోచ్ ఫ్యాక్టరీ కోసం నేను లేఖ రాశా" అని సీఎం చెప్పారు.



-2 లో

## మోహన్ బాబు పరారీలో లేడు..

# పోలీసుల వివరణ




**హైదరాబాద్ పెన్ పవర్:** జర్నలిస్టుపై దాడి కేసులో ప్రముఖ నటుడు మంచు మోహన్ బాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు తోసిపుచ్చింది. అరెస్ట్ నుండి రక్షణ కల్పించలేమంటూ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను రిజెక్ట్ చేసింది హైకోర్టు. దీంతో పోలీసులు మోహన్ బాబును అరెస్ట్ చేసేందుకు సిద్ధం అయ్యారని..

-2 లో

- అరెస్ట్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యం.. అసమంజసమన్న కిషన్ రెడ్డి
- శాంతిభద్రతల అంశం పోలీసులు చూసుకోవాలన్న కిషన్ రెడ్డి
- వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం సరికాదన్న కేంద్రమంత్రి

## తెలంగాణలో సినిమా వాళ్లను టార్గెట్

# చేస్తున్నారని నిరూపితమైంది

### అల్లు అర్జున్ అరెస్ట్‌పై కిషన్ రెడ్డి వ్యాఖ్య

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్రంలో సినీ తారలను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేస్తున్నారనేది అల్లు అర్జున్ అరెస్ట్ ద్వారా మరోసారి నిరూపితమైందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ అరెస్ట్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యమని, అసమంజసమైనదని విమర్శించారు. సంధ్య థియేటర్ ప్రీమియర్ షోకు సంబంధించి నిర్వాహకులు ముందుగానే అధికారులకు సమాచారం ఇచ్చినట్లుగా చెబుతున్నారని,

-2 లో



# కోచ్ ఫ్యాక్టరీ బాధ్యత కేంద్రానిదే

- మొదటి పేజీ తరువాయి

వికారాబాద్–కృష్ణాల మధ్య పూర్తిగా కేంద్రం నిధులతోనే నూతన రైలుమార్గం నిర్మించాలి. ఇది సాకారమైతే దక్షిణ తెలంగాణలో వెనుకబడిన పరిగి, కొడంగల్, చిట్లపల్లె, టేకల్‌కోడ్, రావులపల్లి, మాటూరు, దౌల్తాబాద్, దామరగిద్ద, నారాయణపేట, మక్తల్‌లు ప్రగతిబాట పడతాయి. తాండూరులోని సిమెంట్, గ్రానైట్ తదితర పరిశ్రమల అభివృద్ధికి అవకాశం లభిస్తుంది.

కల్వకుర్తి–మాచర్ల రైలు మార్గం మంజూరు చేయాలి. కల్వకుర్తి నుంచి వంగూరు, కందుకూరు, దేవరకొండ, చలకుర్తి, తిరుమలగిరి మీదుగా మాచర్ల వరకు మేం ప్రతిపాదిస్తున్న ఈ మార్గం ప్రతిపాదిత గద్వాల–డోర్నకల్ మార్గంతోపాటు ఇప్పటికే ఉన్న మాచర్ల మార్గాలను అనుసంధానిస్తుంది. దీనివల్ల సిమెంట్ పరిశ్రమలతోపాటు అటవీ ఉత్పత్తుల విక్రయానికి ప్రయోజనం కలుగుతుంది. సికింద్రాబాద్, గుంటూరు, డోన్ సెక్షన్ల మధ్య అనుసంధానం ఏర్పడి శ్రీశైలం వెళ్లే భక్తుల ప్రయాణం సులభమవుతుంది.

డోర్నకల్–మిర్యాలగూడ (పాపటపల్లి–జాన్‌పహాడ్), డోర్నకల్–గద్వాల ప్రతిపాదిత రైలు మార్గాలను పునఃపరిశీలించాలి. ఈ మార్గాలు ఖమ్మం జిల్లాలోని సారవంతమైన భూములు, చక్కెర, గ్రానైట్ పరిశ్రమలు, సైబీరియన్ వలస పక్షుల కేంద్రం, భారతదేశంలోని అతి పెద్ద బౌద్ధ స్తూపం, పాలేరు రిక్రియేషన్ ప్రాంతాల మీదుగా వెళ్తాయి. పాలేరు శాసనసభ నియోజకవర్గంలో భూముల ధరలు భారీగా ఉన్నాయి. వాటి సేకరణ రైల్వేకు భారంగా మారుతుంది. అందుకే ఆ ప్రతిపాదిత మార్గాలను డోర్నకల్ నుంచి వెన్నారం మన్నెగూడెం–అబ్బాయిపాలెం–మరిపెడ మీదుగా మోతె వరకు మార్చాలి" అని అశ్వినీవైష్ణవ్‌కు రేవంత్ సూచించారు.

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌తో సమావేశమైన సీఎం రేవంత్‌రెడ్డి చిత్రంలో ఎంపీలు కడియం కావ్య, ఎం.అనిల్‌కుమార్ యాదవ్, బలరాంనాయక్, మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

నాలుగేళ్లుగా ఆ నిధులే ఇవ్వడం లేదు

పార్లమెంటులోని ఆర్థికశాఖ కార్యాలయంలో ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌ను కలిసిన రేవంత్‌రెడ్డి తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు పెండింగ్‌లో ఉన్న రూ.1,800 కోట్ల గ్రాంటును వెంటనే విడుదల చేయాలని వినతిపత్రం సమర్పించారు.

"పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణలోని తొమ్మిది జిల్లాలకు ఏటా రూ.450 కోట్ల చొప్పున గ్రాంటు ఇవ్వాలి. ఇది 2019–20, 2021–22, 2022–23, 2023–24 సంవత్సరాలకు కలిపి మొత్తం రూ.1,800 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి.

విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణల మధ్య రుణాలను పంచే సమయంలో తెలంగాణ నుంచి రూ.2,547.07 కోట్ల రికవరీకి కేంద్రం ఏకపక్షంగా ఆదేశాలు ఇచ్చింది. ఇదే విషయంపై మరోసారి సమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలి.

రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్‌లోని హైకోర్టు, రాజ్‌భవన్, లోకాయుక్త, మానవ హక్కుల సంఘం, జ్యుడిషియల్ అకాడమీ సహా ఇతర ఉమ్మడి సంస్థల విభజన పూర్తయ్యేవరకు వాటి నిర్వహణ కోసం తెలంగాణ ప్రభుత్వమే రూ.703.43 కోట్లు ఖర్చు పెట్టింది. అందులో ఏపీ వాటా రూ.408.49 కోట్లను చెల్లించాల్సి ఉంది.

కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన నిధులన్నింటిని 2014–15 సంవత్సరంలో కేవలం ఆంధ్రప్రదేశ్‌కే కేటాయించారు. వాటిలోని రూ.495.20 కోట్లు ఏపీ నుంచి తెలంగాణకు సర్దుబాటు చేయాల్సి ఉంది. వీటిని వడ్డీతోసహా మాకు చెల్లించేలా కేంద్రం ఉత్తర్వులు ఇవ్వాలి" అని నిర్మలాసీతారామన్‌కు రేవంత్‌రెడ్డి విన్నవించారు. సీఎం వెంట ఎంపీలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మల్లు రవి, బలరాంనాయక్, ఎం.అనిల్‌కుమార్ యాదవ్, కడియం కావ్య, రామసహాయం రఘురాంరెడ్డి, కుందూరు రఘువీర్, గడ్డం వంశీకృష్ణ, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, మాజీ మంత్రి షబ్బీర్‌అలీ ఉన్నారు.

# జైలులోనే అల్లు అర్జున్

- మొదటి పేజీ తరువాయి

థియేటర్ యాజమాన్యం పోలీసులకు వినతిపత్రం ఇవ్వడం, దాన్ని ఆమోదిస్తూ.. పోలీసు అధికారులు స్టాంపు వేసిన విషయాలనూ పరిగణనలోకి తీసుకున్నట్లు న్యాయమూర్తి పేర్కొన్నారు. ఈ కేసు దర్యాప్తు కొనసాగించవచ్చని, అందులో పిటిషనర్లు జోక్యం చేసుకోరాదని, పోలీసులకు సహకరించాలని సూచించారు.

### బెడ్‌రూమ్‌లోకీ వస్తారా?

అల్లు అర్జున్‌ను అరెస్టు చేసేందుకు గురువారమే ప్రయత్నించినా.. ఆయన దిల్లీ వెళ్లినట్లు తెలుసుకుని వెనక్కి వచ్చినట్లు పోలీసులు చెబుతున్నారు. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు చిక్కడపల్లి ఏసీపీ రమేశ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ రాజునాయక్, ఉత్తర మండలం టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సైదులు, జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డిలు అర్జున్ నివాసానికి చేరుకున్నారు. ఈత కొలను వద్ద ఫోన్ మాట్లాడుతున్న ఆయన వద్దకు వెళ్లి.. అరెస్టు చేస్తున్నట్టు తెలిపారు. దుస్తులు మార్చుకునేందుకు అవకాశమివ్వాలని కోరగా.. అర్జున్ వెంట పోలీసులు ఆయన గది వద్దకు వెళ్లారు. తలుపులు మూయకుండానే దుస్తులు మార్చుకోవాలని పోలీసులు ఆయనకు స్పష్టం చేశారు. అనంతరం దుస్తులు మార్చుకుని బయటకు వచ్చిన అల్లు అర్జున్.. ఏసీపీ రమేశ్‌కుమార్ ఎదుట అసహనం వ్యక్తం చేశారు. 'పోలీసులకు నేను సహకరిస్తాను. కానీ పోలీసులు బెడ్‌రూమ్ వరకూ రావటం మంచిది కాదు' అని అభ్యంతరం వ్యక్తం చేశారు. అర్జున్ అరెస్టు సమయంలో భార్య స్నేహారెడ్డి, సోదరుడు శిరీష్, తండ్రి అరవింద్ పక్కనే ఉన్నారు. అర్జున్ తన భార్య స్నేహారెడ్డికి ధైర్యం చెప్పి బయలుదేరారు. పోలీసులు తమ వాహనంలో ఆయనను చిక్కడపల్లి స్టేషన్‌కు తరలించగా.. వెనుక మరో వాహనంలో అరవింద్ అనుసరించారు.

### గాంధీ ఆసుపత్రిలో వైద్యపరీక్షలు

సినీ నిర్మాతలు దిల్‌రాజు, బన్నీవాసు, అర్జున్ మామ చంద్రశేఖర్‌రెడ్డి, సోదరుడు శిరీష్, తండ్రి అల్లు అరవింద్ తదితరులు చిక్కడపల్లి ఠాణాలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అనుమతించలేదు. అర్జున్ వాంగ్మూలం తీసుకున్న తర్వాత పోలీసులు ఆయనను వైద్యపరీక్షల కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆయనకు ఈసీజీ, బీపీ, షుగర్, కొవిడ్ పరీక్షలు చేయగా.. సాధారణ ఫలితాలు వచ్చాయని గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ సునీల్ తెలిపారు. అనంతరం అర్జున్‌ను నాంపల్లి కోర్టులో హాజరుపరచగా.. ఇరుపక్షాల మధ్య సుమారు రెండు గంటలసేపు వాడివేడి వాదనలు జరిగాయి. విచారణ జరిగే బెంచ్ వద్దకు ఎక్కువ సంఖ్యలో న్యాయవాదులు రావడం, గందరగోళం నెలకొనడంతో న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. వాదోపవాదాల అనంతరం అర్జున్‌కు 14 రోజుల రిమాండ్ విధించారు. అర్జున్ అరెస్టు నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో ఆయనను చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు.

### ఎఫ్ఐఆర్‌లో ఏముందంటే..

దిల్‌సుఖ్‌నగర్ శివలింగనగర్‌కు చెందిన మగుడంపల్లి భాస్కర్ (40) తన భార్య రేవతి (39), కొడుకు శ్రీతేజ్ (9)తో కలిసి 4వ తేదీ రాత్రి 9 గంటల ప్రాంతంలో సంధ్య థియేటర్‌లో పుష్ప–2 సినిమాకు వెళ్లారు. వీరు థియేటర్‌లోని లోయర్ బాల్కనీలో ఉండగా.. 9.40 గంటల సమయంలో అల్లు అర్జున్ వచ్చారు. ఆయన భద్రతా సిబ్బంది ప్రేక్షకుల గుంపును తొలగిస్తూ ముందుకు రావడంతో రేవతి, శ్రీతేజ్ కిందపడిపోయారు. ఊపిరాడని స్థితిలో అచేతనులైన వారిని.. పోలీసులు దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే రేవతి చనిపోగా.. శ్రీతేజ్‌ను ప్రాథమిక చికిత్స అనంతరం బేగంపేట కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. భారీసంఖ్యలో జనాల్ని థియేటర్ లోపలికి అనుమతించడంతో తొక్కిసలాట జరిగి.. తన భార్య చనిపోయిందని, కుమారుడు ఆసుపత్రిపాలయ్యాడని భాస్కర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనకు సంధ్య థియేటర్ యాజమాన్యం, సిబ్బంది, అల్లు అర్జున్, ఆయన వ్యక్తిగత భద్రతా సిబ్బంది కారణమని పేర్కొన్నారు. ఈ మేరకు బీఎన్ఎస్ చట్టంలోని 105, 118 (1) రెడ్‌విత్ 3 (5) సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేశారు. అర్జున్‌ను ఏ11 నిందితుడిగా చేర్చారు. ఇప్పటివరకు మొత్తం ఏడుగురిని అరెస్టు చేశారు.

### కేసు ఉపసంహరించుకుంటా: రేవతి భర్త భాస్కర్

తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి భర్త భాస్కర్.. అల్లు అర్జున్ అరెస్టుపై స్పందించారు. సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రి వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తన కుమారుడు సినిమా చూస్తానంటే ఆ రోజు సంధ్య థియేటర్‌కు తీసుకెళ్లానని, ఈ ఘటనలో అర్జున్ తప్పేమీ లేదని, తొక్కిసలాట ఘటనతో ఆయనకు సంబంధం లేదని పేర్కొన్నారు. తాను కేసును ఉపసంహరించుకుంటానని, అర్జున్‌ను జైలు నుంచి విడుదల చేయాలని కోరారు.

## తెలంగాణలో సినిమా వాళ్లను టార్గెట్ చేస్తున్నారని నిరూపితమైంది

- మొదటి పేజీ తరువాయి

కాబట్టి ఈ అరెస్ట్ ఉద్దేశపూర్వకమేనని అర్థమవుతోందన్నారు. శాంతిభద్రతల అంశం పోలీసులు చూసుకోవాలని, కానీ దానిని పక్కన పెట్టి ఒకరిని వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం సరికాదన్నారు. అల్లు అర్జున్ అరెస్టును, పాలకుల అధికార దుర్వినియోగాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. రాష్ట్రంలోని సినీ నటులను టార్గెట్ చేస్తున్నారనడానికి ఈ అరెస్ట్ నిదర్శనమన్నారు. కాగా, సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు ఈ మధ్యాహ్నం అరెస్ట్ చేశారు. నాంపల్లి కోర్టులో ప్రవేశపెట్టగా, 14 రోజుల రిమాండ్ విధించింది. మరోవైపు, హైకోర్టులో అల్లు అర్జున్‌కు మధ్యంతర బెయిల్ వచ్చింది. ఆయనను చంచల్ గూడ జైలుకు తరలించిన తర్వాత బెయిల్ వచ్చింది.

## మోహన్ బాబు పరారీలో లేడు.. పోలీసుల వివరణ

- మొదటి పేజీ తరువాయి

ఈ విషయం తెలుసుకున్న డైలాగ్ కింగ్ పరారయ్యాడని మీడియాలో పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి.

ప్రస్తుతం మోహన్ బాబు ఇంట్లో లేరని.. ఆయన కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నట్లు ప్రచారం జరిగింది. ఈ క్రమంలో మోహన్ బాబు పరారీ వార్తలపై పోలీసులు వివరణ ఇచ్చారు. మోహన్ బాబు పరారీలో ఉన్నారని.. ఆయన కోసం స్పెషల్ టీమ్స్ సెర్చ్ చేస్తున్నారని జరుగుతోన్న ప్రచారం ఫేక్ అని క్లారిటీ ఇచ్చారు. శుక్రవారం (డిసెంబర్ 13) వెపన్ డిపాజిట్ కోసం మోహన్ బాబు ఇంటికి వెళ్లగా ఆయన అందుబాటులో లేరు.

రెండు మూడు రోజుల్లో వచ్చి వెపన్ డిపాజిట్ చేస్తానని మాకు మోహన్ బాబు సమాచారం ఇచ్చారని పోలీసులు వెల్లడించారు. మోహన్ పోలీసులకు సమాచారం ఇవ్వకుండా పరారీలో ఉన్నారని.. ఆయన కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నట్లు తప్పుడు ప్రచారం జరుగుతోందని స్పష్టం చేశారు పోలీసులు. ఆయన మాకు సమాచారం అందించాడని తెలిపారు.

# అల్లు అర్జున్‌కు హైకోర్టులో మధ్యంతర బెయిల్




హైదరాబాద్ పెన్ పవర్:సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అరెస్ట్ అయిన హీరో అల్లు అర్జున్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. హైకోర్టు అతనికి మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. సుదీర్ఘ వాదనల తరువాత హైకోర్టు అల్లు అర్జున్‌కు 4 వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ తీర్పిచ్చింది. రూ.50వేల వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలని అల్లు అర్జున్‌కు హైకోర్టు ఆదేశాలిచ్చింది. రెగ్యులర్ బెయిల్ కోసం నాంపల్లి కోర్టుకు వెళ్లాలని సూచించింది. అర్ణబ్ గోస్వామి కేసులో బాంబే కోర్టు తీర్పు ఆధారంగా తెలంగాణ హైకోర్టు ఈ ఉత్తర్వులు ఇచ్చింది.

అదే సమయంలో అల్లు అర్జున్‌కు మధ్యంతర బెయిల్‌పై ఇవ్వడంతో పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభ్యంతరం చెప్పారు. క్వాష్ పిటిషన్ విచారంలో మధ్యంతర బెయిల్ ఇవ్వడంపై పీపీ అసహనం వ్యక్తం చేశారు. అంతకుముందు ఇదే కేసులో నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించడంతో.. పోలీసులు అతన్ని చంచల్ గూడ జైలుకు తరలించారు. ఇప్పటికే అల్లు అర్జున్ చంచల్‌గూడ జైలు లోపలికి వెళ్లిపోయారు. ఇప్పుడు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో నెక్ట్ ఏం జరగబోతోంది అనేది ఉత్కంఠగా మారింది.

కేసులో అల్లు అర్జున్‌పై పెట్టిన కొన్ని సెక్షన్లు వర్తించవన్న హైకోర్టు.

విచారణ పూర్తయ్యే వరకు దేశం విడిచి వెళ్లోద్దని అల్లు అర్జున్‌కు కండిషన్.

కేవలం నటుడు కాబట్టే 105(%దీ%), 118 సెక్షన్ల కింద నేరాలను అల్లు అర్జున్‌కు ఆపాదించాలా..?

అల్లు అర్జున్ కు జీవించే హక్కు ఉంది.

రేవతి కుటుంబంపై సానుభూతి ఉంది. అంతమాత్రాన నేరాన్ని నిందితులపై రుద్దలేం: హైకోర్టు

# అల్లు అర్జున్ అరెస్ట్‌పై స్పందించిన కేటీఆర్, హరీష్ రావు.. ఏమన్నారంటే..?



హైదరాబాద్ పెన్ పవర్:సంధ్య థియేటర్ తొక్కి సలాట ఘటనలో స్టార్ హీరో అల్లు అర్జున్ అరెస్ట్ కావడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో అల్లు అర్జున్ అరెస్ట్ రాజకీయ నాయకులు, సినీ సెలబ్రెటీలు స్పందిస్తున్నారు. తాజాగా బన్నీ అరెస్ట్‌పై బీఆర్ఎస్ మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా రియాక్ట్ అయ్యారు.

"జాతీయ అవార్డు విజేత అల్లు అర్జున్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం. అసలు బెన్ఫిట్ షోలకు అనుమతి ఇచ్చింది ఎవరు..? ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా సినిమా ప్రదర్శించింది ఎవరు..? సినిమా కోసం వెళ్లి తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. దీనికి అసలు కారకులు, రాష్ట్ర పాలకులే. చర్యలు తీసుకోవలసింది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వంపైనే.

రేవంత్ రెడ్డి బ్రదర్స్ వేధింపుల వల్లే చనిపోతున్నా అని సూసైడ్ లెటర్ రాసి సీఎం సొంత గ్రామం కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సాయి రెడ్డి ఆత్మహత్య చేసుకుంటే రేవంత్ బ్రదర్స్ ని ఎందుకు అరెస్టులు చేయరు..?రేషన్ కార్డు నిబంధనల వల్లే, రుణమాఫీ కాక ఆత్మహత్య చేసుకుంటున్నా అని సూసైడ్ లెటర్ రాసి మేడ్చల్ వ్యవసాయ కార్యాలయం వద్ద సురేందర్ రెడ్డి అనే రైతు ఆత్మహత్య చేసుకుంటే కారకుడైన రేవంత్ రెడ్డిని ఎందుకు అరెస్టు చేయరు..? అరెస్టు చేయాల్సి వస్తే ముందు రేవంత్ రెడ్డి సోదరులను అరెస్టు చేయాలి.ఏడాది పాలనలో రైతులను బలిగొన్నందుకు ఎవరిని అరెస్టు చేయాలి..? ఫుడ్ పాయిజన్లతో 49 మంది విద్యార్థులు చనిపోయారు. దీనికి ఎవరిని అరెస్టు చేయాలి..? ఫార్మా సిటీ పేరుతో లగచర్ల గిరిజన బతుకులను ఛిద్రం చేశారు. దీనికి ఎవరిని అరెస్టు చేయాలి..? చట్టం అల్లు అర్జున్ విషయంలోనే కాదు ఎనుముల రేవంత్ రెడ్డి అండ్ బ్రదర్స్ విషయంలోనూ స్పందించాలి. చట్టం ఎవ్వరికీ చుట్టం కాకూడదు" అని అల్లు అర్జున్ అరెస్ట్ ను తీవ్రంగా ఖండించారు హరీష్ రావు.

కేటీఆర్ సైతం ఎక్స్ వేదికగా రియాక్ట్ అయ్యారు. "అల్లు అర్జున్ అరెస్టు వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును.. చేసిన అతిని ఖండిస్తున్నాను.

జాతీయ అవార్డు గెలుచుకున్న స్టార్ అల్లు అర్జున్ అరెస్టు పాలకుల అభద్రతాభావానికి తార్కాణం. తొక్కిసలాట బాధితుల పట్ల నాకు పూర్తి సానుభూతి ఉంది, కానీ అసలు తప్పు ఎవరిది..? నేరుగా ఆయనకు సంబంధం లేని అంశంలో అల్లు అర్జున్ ని సాధారణ నేరస్తుడిలా పరిగణించడం సరైంది కాదు. సంబంధం లేని అంశంలో అల్లు అర్జున్ అరెస్టు చేయడం న్యాయమైతే.. హైడ్రా పేరుతో పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి వారి మరణానికి కారణమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన కూడా కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలి" అని డిమాండ్ చేశారు కేటీఆర్.

## విదేశాల్లోని భారతీయుల రక్షణ తొలి ప్రాధాన్యత: విదేశాంగ శాఖ

- కెనడాలో ముగ్గురు భారతీయ విద్యార్థుల హత్యపై స్పందించిన భారత్
- భారతీయులకు ఇబ్బందులు తలెత్తకుండా కెనడాతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడి
- కెనడాలోని భారతీయుల భద్రతపై శ్రద్ధ తీసుకుంటున్నామన్న విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి



హైదరాబాద్ పెన్ పవర్:విదేశాల్లో ఉన్న భారత పౌరుల రక్షణ కేంద్రానికి తొలి ప్రాధాన్యమని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ అన్నారు. కెనడాలో ఇటీవల ముగ్గురు భారతీయ విద్యార్థులు హత్యకు గురికావడంపై భారత విదేశాంగ శాఖ విచారం వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపింది. ఈ ఘటనలపై జైశ్వాల్ మాట్లాడుతూ... ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా విదేశాంగ శాఖ చర్యలు తీసుకుంటోందన్నారు.ఒట్టావాలోని భారత హైకమిషనర్‌తో పాటు టోరంటో, వాంకోవర్‌లలోని కాన్సులేట్‌లను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. భారతీయులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అక్కడి అధికార యంత్రాంగంతో చర్యలు జరుపుతున్నామన్నారు. ఎన్నారైల రక్షణ తమకు ప్రాధాన్యతా అంశమన్నారు. కెనడాలోని భారతీయుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు చెప్పారు.

# మోహన్ బాబుకు హైకోర్టులో చుక్కెదురు

**జర్నలిస్ట్ పై దాడి చేసిన కేసు**

**ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన మోహన్ బాబు**

**బెయిల్ పిటిషన్ ను కొట్టి వేసిన హైకోర్టు**



హైదరాబాద్ పెన్ పవర్: సినీ నటుడు మోహన్ బాబుకు తెలంగాణ హైకోర్టులో నిరాశ ఎదురయింది. ఆయన పెట్టుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. జల్ పల్లిలోని తన నివాసం వద్ద జర్నలిస్ట్ పై మోహన్ బాబు దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ దాడి ఘటనలో ఆయనపై పహాడీ షరీఫ్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఆయన హైకోర్టులో యాంటిసిపేటరీ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. తదుపరి దర్యాప్తు చేపట్టకుండా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్ లో కోరారు. పిటిషన్ ను విచారించిన హైకోర్టు... ముందస్తు బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. పిటిషన్ ను కొట్టివేసింది.

# అల్లు అర్జున్‌కు 14 రోజుల రిమాండ్.. చంచల్ గూడ జైలుకు తరలింపు

**హైదరాబాద్ పెన్ పవర్:**సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో హీరో అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసిన చిక్కడ పల్లి పోలీసులు.. అతన్ని నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. కేసు తీవ్రత దృష్ట్యా నాంపల్లి కోర్టు.. అల్లు అర్జున్‌కు 14 రోజుల రిమాండ్ విధించింది. దాంతో, పోలీసులు అతన్ని చంచల్ గూడ జైలుకు తరలిస్తున్నారు.అల్లు అర్జున్ కు 14 రోజుల రిమాండ్ విధించే ముందు.. నాంపల్లి కోర్టులో వాదనలు జరిగాయి. తొక్కిసలాటకు.. అల్లు అర్జున్ కు ప్రత్యక్షంగా సంబంధం లేదని.. తనపై ఉన్న %ఖీ×=% కొట్టివేయాలని అతని తరపు న్యాయవాది వాదించారు. కేసులో ఏ 11గా ఉన్నారని.. ఈ విషయంలో ప్రత్యక్షంగా కానీ .. పరోక్షంగా కానీ ఎకలాంటి సంబంధం లేదంటూ అతని తరపు లాయర్లు వాదించారు. దీనిపై పోలీసులు సైతం బలంగా వాదనలు వినిపించారు. పోలీసుల అనుమతి లేకుండా థియేటర్ దగ్గరకు వచ్చారని.. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగిందని.. హీరో అల్లు అర్జున్ రావటం వల్లే ఒకరు చనిపోయారని.. దీనికి కారణం అల్లు అర్జున్ అంటూ పోలీసుల తరపు వాదనలు వినిపించారు లాయర్లు. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం అల్లు అర్జున్ కు ఈ నెల డిసెంబర్ 27 వరకు రిమాండ్ విధిస్తూ తీర్పిచ్చింది. అంతకుముందు పోలీసులు అల్లు అర్జున్‌కు గాంధీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు పూర్తి చేశారు. డిసెంబర్ 4న రాత్రి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో రేవతి (39) అనే మహిళ మృతి చెందింది. ఈ ఘటనలో మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పలువురిపై కేసు నమోదు చేసిన చిక్కడ పల్లి పోలీసులు.. శుక్రవారం (డిసెంబర్ 13) అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారు. ముందస్తు సమాచారం లేకుండా రావటం.. ఒకరి చావునకు కారణం అయిన అల్లు అర్జున్‌పై పోలీసులు బీఎన్ఎస్ 118 (1), బీఎన్ఎస్ 105, రెడ్‌విత్ 3/5 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.



మరోవైపు, అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఆయన తరుపు న్యాయవాదులు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం మధ్యాహ్నం 2:30 గంటలకు విచారణ జరగాల్సి ఉండగా.. దానిని న్యాయస్థానం సాయంత్రం 4 గంటలకు వాయిదా వేసింది.

## జైలు విషయం తెలిసి.. కన్నీళ్లు పెట్టుకున్న అల్లు స్నేహారెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:**తొక్కిసలాట ఘటనలో హీరో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దాంతో, పోలీసులు అతన్ని చంచల్ గూడ జైలుకు తరలిస్తున్నారు. చంచల్‌గూడ జైలు వద్ద పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలిసి అల్లు అర్జున్ భార్య స్నేహారెడ్డి కంట తడి పెట్టుకున్నట్లు తెలుస్తోంది. తన భర్త ప్రమేయం లేకుండా జరిగిన ఘటనకు అతన్ని బాధ్యుణ్ణి చేయడం సరైనదని కాదన్నది ఆమె అభిప్రాయం. ప్రస్తుతం అల్లు అర్జున్ భార్య స్నేహారెడ్డి, కూతురు అర్హ, కొడుకు అయాన్ జూబ్లీహిల్స్‌లోని తమ ఇంట్లోనే ఉన్నారు. అల్లు అర్జున్ అరెస్ట్ విషయం తెలిసి సినీ ప్రముఖులు ఒక్కొక్కరిగా వారింటికి చేరుకుంటున్నారు. ఇప్పటికే చిరంజీవి దంపతులు, నాగబాబు అల్లు అర్జున్ ఇంటికి చేరుకొని.. స్నేహారెడ్డిని, ఆమె పిల్లలను ఓదార్చారు.

## చంచల్ గూడ జైల్లో అల్లు అర్జున్..



**హైదరాబాద్ పెన్ పవర్:**నాంపల్లి కోర్టు 14 రోజులు రిమాండ్ విధించడంతో అల్లు అర్జున్ ను చంచల్ గూడ జైలు లోపలికి వెళ్లిపోయారు. రోప్ టీమ్స్ తో అలెర్ట్ అయిన పోలీసులు నాంపల్లి కోర్టు నుంచి ట్రాఫిక్ క్లియర్ చేసి భారీగా బందోబస్తు మధ్య జైలుకు తరలించారు. చంచల్ గూడ జైలు దగ్గరకు అల్లు అర్జున్ అభిమానులు భారీగా తరలివచ్చారు. ఎలాంటి ఉద్రిక్తత చోటుచేసుకోకుండా భారీ భద్రతతో పోలీసులు అల్లు అర్జున్ ను చంచల్ గూడ జైలుకు తరలించారు పోలీసులు. అల్లు అర్జున్ కేసులో మరో వైపు మధ్యంతర బెయిల్ ను మంజూరు చేసింది హైకోర్టు. అల్లు అర్జున్ కు 105,118 సెక్షన్ కేసులు వర్తించవని చెప్పింది. అల్లు అర్జున్ కు కూడా జీవించే హక్కు ఉందని తెలిపింది. కేసు విచారణ పూర్తయ్యే వరకు దేశం విడిచి పెట్టి వెళ్లొద్దని హైకోర్టు షరతులు పెట్టింది. కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. రేవతి మృతిపై సానుభూతి ఉందన్న కోర్టు..నేరం ఒక్కడిపైనే రుద్దడం కరెక్ట్ కాదని తెలిపింది. అయితే హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసే లోపే అల్లు అర్జున్ చంచల్ గూడ జైలులోకి వెళ్లిపోయారు. మరి అల్లు అర్జున్ జైల్లో ఉంటారా? రిలీజ్ అవుతారా? అనేది ఉత్కంఠగా మారింది.

సంధ్య థియేటర్ దగ్గర తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్ ను డిసెంబర్ 13న ఉదయం పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. చిక్కడ పల్లి పీఎస్ కు తరలించి అక్కడి నుంచి గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేసి నాంపల్లి కోర్టులో జడ్జి ముందు ప్రవేశ పెట్టారు. ఇరువురి వాదనల తర్వాత కోర్టు అల్లు అర్జున్ కు 14 రోజుల రిమాండ్ విధించింది. కాసేపటికే హైకోర్టు అల్లు అర్జున్ కు షరతలతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది

# ఒక నేరస్తుడిలా అరెస్ట్ చేస్తారా?: అల్లు అర్జున్ అరెస్ట్‌పై బండి సంజయ్ స్పందన

**అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చిన అల్లు అర్జున్‌కు గౌరవం ఇవ్వాలన్న సంజయ్**

**నేరుగా బెడ్రూంకు వెళ్లి అరెస్ట్ చేస్తారా? అని ప్రశ్న**

**సంధ్య థియేటర్ దుర్ఘటనలో అల్లు అర్జున్ తప్పులేదన్న రాజాసింగ్**



**హైదరాబాద్ పెన్ పవర్:**సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్ట్‌పై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. అల్లు అర్జున్ భారత సినిమాకు అంతర్జాతీయ గుర్తింపును తీసుకొచ్చారని, ఆయనకు గౌరవం ఇవ్వాలని... నేరస్థుడిగా చూడవద్దని బండి సంజయ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. నేరుగా బెడ్రూంకు వెళ్లి అరెస్ట్ చేస్తారా? అని ప్రశ్నించారు. దుస్తులు మార్చుకోనివ్వకుండా అరెస్ట్ చేయడమేమిటన్నారు.సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో పూర్తి వైఫల్యం ప్రభుత్వానిదేనని ఆరోపించారు. థియేటర్‌లో తొక్కిసలాట కారణంగా మహిళ మృతి దురదృష్టకరమన్నారు. అయితే అక్కడకు వచ్చిన ప్రేక్షకులను కట్టడి చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. పుష్ప-1 సినిమా భారీ విజయం తర్వాత పుష్ప-2పై అభిమానులు, సినిమా ప్రియులు భారీ అంచనాలతో ఉన్నారని తెలిపారు.

అయితే థియేటర్‌లో సరైన ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. సంధ్య థియేటర్ వద్ద ఇంతటి నిర్లక్ష్యం, నిర్వహణలేమి ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. అయితే అల్లు అర్జున్, అతని అభిమానులు గౌరవానికి అర్హులే తప్ప... అక్కడ జరిగిన గందరగోళానికి వారు కారణం కాదని పేర్కొన్నారు.

**అల్లు అర్జున్ తప్పు లేదన్న రాజాసింగ్**

సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనకు పూర్తి బాధ్యత పోలీసు శాఖదేనని రాజాసింగ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఇందులో అల్లు అర్జున్ తప్పేమీ లేదన్నారు. ఆయన తన విజయాలు, అవార్డులతో తెలుగు రాష్ట్రాలకు ఎనలేని గౌరవం తీసుకువచ్చారన్నారు. ప్రత్యక్షంగా అతను కారణం కాదని, కానీ అతనిని బాధ్యుడిని చేయడం సరికాదన్నారు.

అక్కడ జరిగిన ఘటనలోని లోపాలను గుర్తించడానికి బదులు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడం పాలనపై చెడు ప్రభావం చూపిస్తుందని హెచ్చరించారు. ఈ ఘటనపై కాంగ్రెస్ ఆత్మపరిశీలన చేసుకోవాల్సి ఉందన్నారు. అల్లు అర్జున్ గౌరవానికి అర్హుడే తప్ప... అతనిని క్రిమినల్‌గా చూడటం సరికాదని పేర్కొన్నారు.

# భూమిని ఢీకొట్టబోతున్న ఆస్టరాయిడ్... మన ఇస్రో శాస్త్రవేత్తల హెచ్చరిక

**హైదరాబాద్ పెన్ పవర్:** అంతరిక్షంలో తిరుగుతున్న ఒక భారీ ఆస్టరాయిడ్ భూమిని ఢీకొట్టే అవకాశం ఉందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ 'ఇస్రో' శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఆ ఆస్టరాయిడ్ ఢీకొంటే దారుణమైన ప్రమాదం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆ ఆస్టరాయిడ్ పై ఇస్రో పరిశోధన చేస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు వివరాలను ఇస్రో చైర్మన్ ఎస్. సోమనాథ్ తాజాగా వెల్లడించారు.

**మరో ఐదేళ్లలో ఢీకొనే చాన్స్...**

అంతరిక్షంలో తిరుగుతున్న ఆస్టరాయిడ్ అపోఫిస్ భవిష్యత్తులో భూమికి అత్యంత సమీపంగా వచ్చే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. సుమారు 450 మీటర్ల పొడవు, 170 మీటర్ల వెడల్పు ఉన్న ఈ ఆస్టరాయిడ్... 2029 ఏప్రిల్ 13న భూమికి అత్యంత దగ్గరగా అంటే.. కేవలం 32 వేల కిలోమీటర్ల సమీపం నుంచి దూసుకువెళుతుందని తేల్చారు. అంటే భూమి చుట్టూ స్థిర కక్ష్యలో తిరిగే కమ్యూనికేషన్ శాటిలైట్ల కంటే కూడా ఇది దగ్గరగా వస్తుండడం గమనార్హం.



**'నేత్ర' ఆధ్వర్యంలో పరిశోధన**

అపోఫిస్ మన యుద్ధనౌక ఐఎన్ఎస్ విక్రమాదిత్య కంటే పెద్దదని ఇస్రో చైర్మన్ సోమనాథ్ తెలిపారు. అపోఫిస్ భూమిని ఢీకొట్టే పరిస్థితి, దాని గమనం, ఇతర అంశాలపై ఇస్రోలోని 'నేత్ర (నెట్ వర్క్ ఫర్ స్పేస్ ఆబ్జెక్ట్ ట్రాకింగ్ అండ్ అనాలసిస్)' విభాగం ఆధ్వర్యంలో పరిశోధన చేస్తున్నట్టు తెలిపారు. ఈ క్రమంలో నాసాకు చెందిన ఒసిరిస్ ఆర్ఈఎక్స్, యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన రామ్సెస్ విభాగాలతో ఆస్టరాయిడ్లపై పరిశోధనలో కలసి ముందుకువెళుతున్నట్టు వివరించారు.

# చెంచల్ గూడ జైలు దగ్గర భారీ బందోబస్తు



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్: సంధ్య థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసలాట ఘటనలో అరెస్ట్ అయిన నటుడు అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. అల్లు అర్జున్‌కు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధిస్తూ 2024, డిసెంబర్ 13న న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పోలీసులు అల్లు అర్జున్‌ను హైదరాబాద్‌లోని చెంచల్ గూడ సెంట్రల్ జైలుకు తరలిస్తున్నారు. పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ దగ్గర జరిగిన తొక్కి సలాట ఘటనలో హీరో అల్లు అర్జున్ ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. 2024, డిసెంబర్ 13వ తేదీన హైదరాబాద్‌లోని తన నివాసం వద్ద అల్లు అర్జున్ ను చిక్కడపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బన్నీని ఆయన నివాసం నుండి నేరుగా చిక్కడపల్లి పీఎస్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌లో దాదాపు రెండు గంటల పాటు బన్నీని విచారించి అతడి స్టేట్మెంట్ రికార్డ్ చేశారు పోలీసులు. విచారణ అనంతరం వైద్య పరీక్షల నిమిత్తం బన్నీని గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాంధీలో వైద్యపరీక్షలు ముగిసిన తర్వాత పోలీసులు అల్లు అర్జున్ నాంపల్లి క్రిమినల్ కోర్టుకు తరలించారు. నాంపల్లి కోర్టు బన్నీకి 14 రోజుల జ్యుడిషియల్‌రిమాండ్ విధించింది. అర్జున్ ను చెంచల్ గూడ జైలుకు తరలిస్తుండటంతో జైలు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

పెద్ద సంఖ్యలో బలగాలను చెంచల్ గూడ పరిసరాల్లో మోహరించారు. జైలు పరిసరాల్లోకి ఇతరులను అనుమతించడం లేదు. జైలు వద్దకు పెద్ద ఎత్తున బన్నీ అభిమానులు చేరుకునే అవకాశం ఉండటంతో జైలు వద్ద రోజువారీగా ఉండే భద్రత, పోలీసు సిబ్బంది కంటే.. అదనంగా భద్రత బలగాలు మోహరించి సెక్యూరిటీని ఫుల్ టైట్ చేశారు పోలీసులు.

# అల్లు అర్జున్ నివాసానికి వెళ్లిన చిరంజీవి

**బన్నీ అరెస్ట్ తో షాక్ కు గురైన టాలీవుడ్**
**షూటింగ్ ను రద్దు చేసుకున్న చిరంజీవి**
**చిక్కడపల్లి పీఎస్ కు చేరుకున్న దిల్ రాజు**




**హైదరాబాద్ పెన్ పవర్:** హీరో అల్లు అర్జున్ అరెస్ట్ తో టాలీవుడ్ షాక్ కు గురైంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ అంశం కలకలం రేపుతోంది. అల్లు అర్జున్ ను వైద్య పరీక్షల కోసం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ నుంచి గాంధీ ఆసుపత్రికి తరలించారు. మరోవైపు బన్నీ అరెస్ట్ వార్త తెలియగానే 'విశ్వంభర' షూటింగ్ ను చిరంజీవి రద్దు చేసుకున్నారు. అక్కడ నుంచి ఆయన అల్లు అర్జున్ నివాసానికి వెళ్లారు. మరోవైపు, కాసేపటి క్రితమే నిర్మాత దిల్ రాజు చిక్కడపల్లి పీఎస్ కు చేరుకున్నారు. అంతకు ముందే అల్లు అరవింద్, అల్లు శిరీష్, అల్లు అర్జున్ మామ (భార్య తండ్రి) పీఎస్ కు వచ్చారు.

# హైదరాబాద్ సిటీలో కాలం చెల్లిన ఆటోలు 2 వేలు.. సిటీ వదలాల్సిందే.. ఔటర్ దాటాల్సిందే..!



**హైదరాబాద్ పెన్ పవర్:** గ్రేటర్ హైదరాబాద్ లో కాలం చెల్లిన ఆటోలను ఔటర్ దాటించే పనిలో ఉన్నారు అధికారులు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని.. రాబోయే కాలంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలను మొదలుపెట్టారు. అందులో భాగంగా 15 ఏండ్లు దాటిన ఆటోలను సిటీ దాంటిచే పనిలో ఉన్నారు. గ్రేటర్‌లో అన్ని ఆటోలు కలిపి1.10 లక్షల వరకు ఉన్నాయి. 2002లో ఆటోలపై నిషేధం విధించే నాటికి 50 వేల నుంచి 60 వేల వరకు మాత్రమే ఉండగా, వివిధ సందర్భాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఉపాధి కోసం 25 వేల ఆటోలకు పర్మిషన్ఇచ్చారు. మిగిలినవన్నీ ఇతర జిల్లాల నుంచి వచ్చి దొడ్డిదారిన తిరుగుతున్నవేనని తేల్చారు. ఇందులో డీజిల్ ఆటోలు 15వేలకుపైగానే ఉంటాయని అధికారులు అంటున్నారు. 15 ఏండ్లు దాటిన ఆటోలు రెండు వేలలోపు ఉంటాయి. వీటన్నింటినీ ఔటర్‌దాటించాలన్న లక్ష్యంతోనే అధికారులు పని చేస్తున్నారు.

## అల్లు అర్జున్ అరెస్ట్ పై కేటీఆర్ స్పందన

**హైదరాబాద్ పెన్ పవర్:**హీరో అల్లు అర్జున్ ను అరెస్ట్ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. జాతీయ అవార్డు విజేత అల్లు అర్జున్ అరెస్ట్ పాలకుల అభద్రతకు పరాకాష్ఠ అని పేర్కొన్నారు. తొక్కిసలాట బాధితుల పట్ల తనకు పూర్తిగా సానుభూతి ఉందని... కానీ ఆ ఘటనలో వాస్తవంగా విఫలమయింది ఎవరని ప్రశ్నించారు. అల్లు అర్జున్ కు నేరుగా ఎలాంటి సంబంధం లేని కేసులో... ఆయనను ఒక సాధారణ నేరస్తుడిగా చూడటం సరికాదని స్పష్టం చేశారు.

గౌరవం, గౌరవప్రదమైన ప్రవర్తనకు ఎప్పుడూ స్థానం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నానని ట్వీట్ చేశారు. ఇదే లాజిక్ తో వెళితే... హైడ్రా సృష్టించిన భయాందోళనల కారణంగా హైదరాబాద్ లో ఇద్దరు అమాయకులు చనిపోయారని... దీనికి కారణమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేయాలని స్పష్టం చేశారు.

## జర్నలిస్టుల నిరసన

**హైదరాబాద్ పెన్ పవర్:**జల్ పల్లి ఫామ్ హౌస్ వద్ద సినీ నటుడు మోహన్ బాబు టీవీ9 జర్నలిస్టు రంజిత్ పై చేసిన దాడికి నిరసనగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు రాజేంద్రనగర్ సర్కిల్ పిల్లర్ నెంబర్ 143 నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కు జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు.

మోహన్ బాబును వెంటనే అరెస్టు చేయాలని, గాయపడ్డ జర్నలిస్టుకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం కఠిన చట్టాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

### మంత్రి పొంగులేటి

**హైదరాబాద్ పెన్ పవర్:**కూసుమంచి లో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన ఉత్సవాలు జరిగా. పేదవారు కన్న కల ఇందిరమ్మ ఇల్లు. ప్రతి ఇంటికి ప్రభుత్వ అధికారులు వెళ్లి ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్నారు. 4.50 లక్షల ఇళ్లు రాష్ట్ర వ్యాప్తంగా ఇస్తున్నాం. 80 లక్షల మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం అభ్యర్థించారు. ఎవరైతే సొంత స్థలంలో ఉంటారో వారి ఇంటి ఫోటో తీసి యాప్ లో నమోదు చేస్తాం. ఇందిరమ్మ ఇంటికి మొదటి విడతగా లక్ష రూపాయలు ఇస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా 580 మోడల్ హౌజ్ లు వున్నాయి. సంక్రాంతి నాటికి కూసుమంచి లో మోడల్ హౌజ్ నిర్మాణం పూర్తి అవుతుంది. గత ప్రభుత్వం లో కాంట్రాక్టర్లకు ఇళ్లు ఇస్తే కూలిపోయే పరిస్థితి ఏర్పడింది. ఎవరు ఇళ్లు వారే నిర్మించుకునే విధంగా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రజాపాలన లో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిని గుర్తిస్తున్నారు. ప్రజాపాలన లో దరఖాస్తు చేయని వారు స్పెషల్ కౌంటర్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసిన వారి కుటుంబ సభ్యులు మరణిస్తే వారి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందిరమ్మ ప్రభుత్వం లో కండీషన్ లు పెట్టి ఇళ్లు ఇవ్వకుండా తప్పించుకునే ప్రభుత్వం కాదని అన్నారు.

పేదవారికి భారం కాకుండా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంది. గ్రామాలకు సర్వేకు వచ్చే అధికారులు ఇందిరమ్మ కమిటీలను కలుపుకుని పోవాలి. పేదవారి కలను ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.

# వీఆర్సీ సెంటర్ల నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ

**హైదరాబాద్ పెన్ పవర్:**అన్నదాతలకు అండగా వైకాపా ర్యాలీని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి, కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, రూరల్ ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి, మాజీ మంత్రి అనిల్ తదితరులు హజరయ్యారు. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పెట్టుబడి సాయం కింద ఏడాదికి 13,500 ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే. - రైతులు చెల్లించాల్సిన ప్రీమియం కూడా జగన్ ప్రభుత్వమే చెల్లించింది. పెట్టుబడి సాయం పేరుతొ రైతులను చంద్రబాబు దగా చేస్తున్నారు. ఎరువులు కూడా టీడీపీ కార్యకర్తలు, వారీ సానుభూతి పరులకు మాత్రమే ఇస్తున్నారు. ఉచిత పంటల భీమా పథకాన్ని కొనగించాలని అన్నారు. రూరల్ ఇంచార్జి అనం విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులను మోసం చెయ్యడం నా నైజం అని చంద్రబాబు మరోసారి నిరూపించారు. యూరియా, ఎరువుల కోసం ప్రభుత్వం ముందుగానే డబ్బులు కట్టించుకోవడం దారుణం. ప్రభుత్వం వచ్చింది ఆరు మాసాలైనా..

ఇంతవరకు పెట్టుబడి సాయం ఇవ్వలేదు. రైతులను మోసం చేస్తే పుట్టగతులు ఉండవని చంద్రబాబుకి తెలిసినా.. హామీలను అమలు చెయ్యకపోవడం దారుణం. ఉచిత పంటల భీమాను అమలు చెయ్యాలని అన్నారు.

# ఆయిల్ ఫాం సాగు లక్ష్యాన్ని చేరాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆయిల్ ఫాం సాగు ఈ సంవత్సర లక్ష్యాన్ని తప్పనిసరి గా చేరేలా పనిచేయ్యాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి జిల్లా లోని ఆయిల్ ఫ్రేడ్ వ్యవసాయ మరియు ఉద్యాన వన శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా లోని ఆయిల్ ఫ్రేడ్, వ్యవసాయ మరియు ఉద్యాన వన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ముందుగా జిల్లాలో ఇప్పటి వరకు 12,200 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగవుతుందని అలాగే 2024-25సంవత్సరానికి గాను 4000ఎకరాల లక్ష్యం పెట్టుకొని ఈ సంవత్సరం 1817 ఎకరాలు డిడిలు కట్టించగా అందులోను 1020 ఎకరాల్లో మొక్కలు పెట్టడం పుర్తైయ్యిందని తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫాం సాగు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని జిల్లాకు ఇచ్చిన లక్షాన్ని తప్పనిసరిగా పూర్తి చెయ్యాలి. అలాగే ఆయిల్ పాం కర్మాగారం సైతం వచ్చే ఏడాది మార్చి నెల లోపు పూర్తి అవుతుంది. క్షేత్ర స్థాయిలో




అధికారులు రైతుల ఇంటికి వెళ్ళి ఆయిల్ పాం వల్ల కలిగే లాభాలు తెలుపి ప్రేరణ కల్పించాలి. గ్రామాల్లో అయిల్ ఫాం సాగు గుర్చి పెద్ద ఎత్తున ప్రచారం చెయ్యాలి. ఆయిల్ పాం సాగులో దశలు రైతులను ఎంపిక చెయ్యడం, డిడి కలెక్షన్లు, మార్కింగ్, డ్రిప్ ఫిట్టింగ్, మొక్కలు పెట్టడం అనే పక్రియను వెంటవెంటనే పూర్తి చెయ్యాలి. మీ మండలాలోని పనిలో వెనకబడిన క్లస్టర్ల ను రోజువారీ పర్యవేక్షణ చేసి ఆయా క్లస్టర్ లలో రైతులతో వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు మీటింగ్ లు పెట్టాలి. పెద్ద భూస్వాములనే కాకుండా చిన్న, సన్న కారు రైతులను కూడా ఆయిల్ ఫాం వైపు మళ్ళించాలి. వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ, ఆయిల్ ఫ్రేడ్ కార్పొరేషన్ అధికారులు అందరు సమన్వయంతో 100% పూర్తి లక్ష్యాన్ని చేరేవిధంగా పని చేయ్యాలని అదికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాదిక, ఉద్యాన వన శాఖ అధికారి సువర్ణ తదితరులు పాల్గొన్నారు.ం

# మంత్రివర్గ విస్తరణ...భట్టి విక్రమార్క

**హైదరాబాద్ పెన్ పవర్:**తమ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టిందని అందుకే ప్రచారంలో వెనుకబడ్డమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. కేసీఆర్ పాలన కంటే మెరుగైన పాలనను తమ ప్రభుత్వంలో అందిస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలకు మల్లు భట్టి విక్రమార్క, ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఢిల్లీలో రాహుల్ గాంధీని కలవలేదని అన్నారు. తెలంగాణలో ప్రజాపాలన పట్ల 50 శాతానికి పైగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. వందశాతం మంది ప్రభుత్వ పాలన పట్ల సంతోషంగా ఉంటారనుకోవడం లేదని చెప్పారు. ప్రజాస్వామ్యం అంటే ఎంతో కొంత వ్యతిరేకత ఉంటుందని చెప్పారు. హైడ్రాకు ధనిక, పేద అన్న తేడా లేదని స్పష్టం చేశారు. ఎవరు చెరువులను ఆక్రమించిన వారిపై హైడ్రా చర్యలు తీసుకుంటుందని తేల్చిచెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టబోతున్నామని తెలిపారు. రైతు భరోసాను సంక్రాంతి నుంచి అమలుచేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించామని అన్నారు. రైతులకు ఇచ్చే బోనస్‌లో రైతు భరోసా, రుణమాఫీ కన్నా ఎక్కువ లబ్ధి రైతులకు చేకూర్చుతుందని మల్లు భట్టి విక్రమార్క వివరించారు. తెలంగాణ తల్లి గతంలో అధికారికంగా లేదని గుర్తుచేశారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరగాలన్న నిబంధన లేదని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అసెంబ్లీ రూల్స్ మార్చారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చేసిన అప్పులకు 11 నెలల్లో రూ.64 వేల కోట్ల అసలు వడ్డీ కట్టామని తెలిపారు. రాష్టం ఏర్పడే నాటికి ఏడాదికి రూ.6400 కోట్లు ఉంటే ఇప్పుడు ఏడాదికే రూ.64 వేల కోట్లు కట్టాల్సి వచ్చిందనిమల్లు భట్టి విక్రమార్కతెలిపారు. తమ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టింది అందుకే ప్రచారంలో వెనుకబడ్డమని అన్నారు.

# ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా ఆర్జీ-3 ఏరియాలోని ఓ.సి-1 ఉపరితలగని సైట్ ఆఫీస్ నందు శుక్రవారం నిర్వహించిన కార్యక్రమాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి, భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, కావున ఎవరి స్థాయిలో వారు సాధ్యమైనంత వరకు వ్యయాన్ని తగ్గించుకోవాలని కోరారు. అంతే కాకుండా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ, అంకిత భావంతో పని చేయాలని అన్నారు. భద్రత పట్ల అశ్రద్ధ వహించకుండా అధికారులు, సూపర్వైజర్లు సంబంధిత ఉద్యోగులకు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు రూపొందించే ప్రణాళికలకు అనుగుణంగా పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా చూడటం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ సమావేశంలో భాగంగా సింగరేణి సాధిస్తున్నటువంటి ప్రగతి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి చేపినటువంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, డి.టి.రావు, జి.వెంకటస్వామి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఎస్వోటుజియం జి.రఘుపతి, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, ఐఈ డిజిఎం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, మేనేజర్ ఉదయ్ హరిజన్, డివైపియం వి.సునీల్ ప్రసాద్, సంక్షేమ అధికారి సాయి కృష్ణ, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# దండకారణ్యం లో 12 మంది మావోయిస్టులను కాల్చి చంపడం ప్రభుత్వాల హత్యలే

**హైద్రాబాద్ పెన్ పవర్:** నారాయణపూర్, బీజాపూర్, జిల్లాల సరిహద్దు అబుజ్ మాడ్ లో 12 మంది ఆదివాసీ బిడ్డలను మావోయిస్టుల పేరుతో చేత్తి న్ గాడ్ ప్రభుత్వం కాల్చి చంపడాన్ని, సీపీఐ(యం ఎల్) చంద్ర పుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ తీవ్రంగా కండించింది. ఈ మేరకు సీపీ రెడ్డి పార్టీ కేంద్రకమిటీ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ ఒకప్రకతనాను విడుదల చేసారు. అమిత్ షా మధ్యబరత దేశంలో ఆదివాసీల నెత్తుటి ఏర్లు పరిస్తున్నాడని ఆరోపించారు. 15 నా కేంద్ర హోం మంత్రి అమిత్ షా బస్తర్ పర్యటనకు ముందే ఈ బూటకపు ఎన్కౌంటర్ జరిపి నెత్తుటి ఏర్లతో స్వాగతం పలికారు, దీంతో దంతెవాడ, నారాయణపూర్, కొండగాన్, బస్తర్ జిల్లాల్లో అర్ధ సైనికుల చేతిలో దండకారణ్యం లోని బిడ్డలు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కు మంటూ ఉన్నారన్నారు. డి ర్ జి, ఏస్ట్ ఎఫ్, సి ఆర్పీ ఎఫ్, సాయుధ బలగాలు అడివి ప్రాంతాన్ని చుట్టూ ముట్టే సాయా కాంగ్రెస్ హయాంలో మరణించిన మావోయిస్టుల సంఖ్య కంటే బీజేపీ ప్రభుత్వ హయాంలో కేవలం ఒకే ఏడాదిలోనే 220 మంది మావోయిస్టులను పొట్టన పెట్టుకున్న బీజేపీ ప్రభుత్వం దండకారణ్యంలో ఉన్న అపారమైన అడివి సంపదను, అదని, అంబానీ, విదేశీ కార్పొరేట్ కంపెనీలకు ఇచ్చేందుకే, మానవ రహిత అడివి,అడివికి,ఆదివాసీలు అండగా ఉన్న మావోయిస్టులను చెంపేందుకే "ఆపరేషన్ కాగర్" పేరుతో బీజేపీ ప్రభుత్వం అడివి ఆదివాసీ బిడ్డలనే చంపుతుంది, ఈ బూటకపు ఎన్కౌంటర్ లపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి ఈ చవులకు కారణమైన పోలీస్ వారిపై హత్య నేరం కింద కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. ఆదివాసి బిడ్డ అయినా మంత్రి దనసరి సీతక్క మొన్న ములుగు ఏటూరు నాగారం, ఇ వల్ల, దండకారణ్యంలో 12 మంది ఆదివాసీ బిడ్డల చవులకు కారణమైన బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తన మంత్రి పదవికి రాజీనామా చేసి తన జాతి బిడ్డలను వందల సంఖ్యలో చంపుతున్న కేంద్ర ప్రభుత్వం బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని ప్రభాకర్ డిమాండ్ చెసారు.

# చంద్రబాబుకు ఒక న్యాయం..బన్నీకి ఒక న్యాయమా



**హైదరాబాద్ పెన్ పవర్:** సినీ నటుడు అల్లు అర్జున్ ను హైదరాబాద్ చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఆయన్ను కోర్టులో ప్రవేశ పెట్టేందుకు ఏర్పాట్లు చేస్తు?న్నారు. పుష్ప-2 మూవీ రిలీజ్ సందర్భంగా ఆర్టీసీ క్రాస్ సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట జరిగి మహిళ మృతి చెందింది. ఈ కేసుకు సంబంధించిన పోలీసులు అల్లు అర్జున్ ను అరెస్ట్ చేశారు. దీంతో అల్లు అర్జున్ అరెస్ట్ను సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు ఖండిస్తున్నారు. ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సైతం ఖండించారు. అయితే పుష్కరాల సమయంలో ఏపీలో జరిగిన ఘటనలు, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు మీటింగ్లో జరిగిన తొక్కిసలాటను గుర్తు చేస్తూ పోలీసులపై ప్రశ్నలు సంధించారు. చంద్రబాబు నాయుడు కందుకూరు వెళ్ళినపుడు తొక్కిసలాటలో 8 మంది, గుంటూరులో ముగ్గురు, పుష్కరాల్లో 23 మంది చనిపోయారని గుర్తు చేశారు. మరి చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేశారా? అని ప్రశ్నించారు. రాజకీయ నాయకులకు ఒక న్యాయం.. నటులకు, సామాన్య ప్రజలకు ఒక న్యాయమా? అని కేఏ పాల్ నిలదీశారు.

## రాష్ట్రపతి పర్యటనకు ప్రెసిడెన్సీ భవన్ ముస్తాబు



**హైదరాబాద్: పెన్ పవర్:** రాష్ట్రపతి ముర్ము పర్యటనకు హైదరాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి భవనం ముస్తాబవుతోంది. మూడు రోజులపాటు రాష్ట్రపతి ముర్ము ఇక్కడినుంచే విధులు నిర్వహించనున్నారు.
రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శీతాకాల విడిదిలో భాగంగా ఈ నెల 17న మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో నగరానికి రానున్నారు. ఈనెల 18,19 తేదీలలో రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారు. 20న సికింద్రాబాద్ సైనిక్ పురిలోని సీడీఎం కాలేజీలో నిర్వహించే కలర్స్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం రాష్ట్రపతి నిలయంలో తేనీటి విందు ఎట్ హోం, ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు, నేతలు, వివిధ రంగాకలు చెందిన ప్రముఖులు పాల్గొంటారు. 21న ఉదయం కోఠీ మహిళా కళాశాలను సందర్శించి అక్కడి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం ఢిల్లీకి బయల్దేరి వెళతారు. రాష్ట్రపతి ముర్ము శీతాకాల విడిది నేపథ్యంలో ఈనెల 10నుంచి 23 వరకు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో సందర్శనలను నిలిపివేశారు.

## జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన లైసెన్స్ మేళా ఎస్పి అఖిల్ మహాజన్

**రాజన్న సిరిసిల్ల పెన్ పవర్:** డిసెంబర్ 19వ తేదీ లోపు సంబంధించిన పోలీస్ స్టేషన్ల పరిదిలో పేరు నమోదు చేసుకోగలరు. జిల్లాలో డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేని యువతీ యువకుల కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్దేశిత ఆన్లైన్ రుసుముతో ద్విచక్ర వాహన లైసెన్స్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శుక్రవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. డ్రైవింగ్ చేసే వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటుగా ఇన్సూరెన్స్ చాలా ముఖ్యం అని దానికోసం జిల్లా పరిధిలోని డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేని వారి కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్దేశిత ఆన్లైన్ రుసుముతో ద్విచక్ర వాహన లైసెన్స్ మెళ నిర్వహించడం జరుగుతుందన్నారు. డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేని ఆసక్తి గల 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఈ నెల డిసెంబర్ 19 వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ఎస్ ఎస్ మెమో ఆధార్ కార్డ్, తో మీ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో పేరు నమోదు చేసుకోవాలని, పేరు నమోదు చేసుకున్న వారికి డ్రైవింగ్ టెస్ట్ లు నిర్వహించి,అందులో అర్హత సాధించిన వారికి తదనంతరం లైసెన్స్ లు జారిచేయడం జరుగుతుందన్నారు. నిర్దేశిత ఆన్లైన్ రుసుముతో ద్విచక్ర వాహన లైసెన్స్ మేళా ఎస్పీ తెలిపారు.

## తాండూరు గిరిజన హాస్టల్ విద్యార్థిని నిమ్స్ కు తరలింపు

**వికారాబాద్ పెన్ పవర్:** తాండూర్ గిరిజన సంక్షేమ హాస్టల్ లో అస్వస్థత గురైన విద్యార్థి లీలావతి పరిస్థితి విషమంగా వుండడంతో మెరుగైనా చికిత్స కోసం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అధికారులు గుట్టు చప్పుడు కాకుండా తరలించడం బయటపడింది. ఎమ్మెల్సీ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి శుక్రవారం హాస్టల్ ను పరిశీలించారు. లీలావతి విద్యార్థి ఆరోగ్యం పై ఆరా తీసారు.

## పేద ప్రజలకు అండగా నిలుస్తున్న రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



హైదరాబాద్ పెన్ పవర్: పేద ప్రజలకు అండగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిలుస్తున్నారు.అనారోగ్య బాధితులకు మంత్రి శ్రీధర్ బాబు భరోసా కల్పిస్తున్నారు. మంథని నియోజకవర్గ పరిధిలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలనీలోని మినాజిపేట గ్రామానికి చెందిన గంగవేణి శ్రీనివాస్ అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించి నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే స్పందించిన మంత్రి ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తనీ వీరికి 2 లక్షల 50వేల ఎల్వోసి మంజూరు చేయించారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు శుక్రవారం వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్వోసి పత్రాలను అందజేశారు. 2 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు గంగవేణి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

హైదరాబాద్ పెన్ పవర్:ఐశ్వర్య ఆరోగ్య ఆనందాంధ్ర ప్రదేశ్ వెల్దీ హెల్దీ హ్యాపీ సాకారమే లక్ష్యంగా స్వర్ణాంధ్ర ఏ 2047' విజన్ డాక్యుమెంట్ స్వర్ణాంధ్రప్రదేశ్, ను ఏపీ సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. విజయవాడ లోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రులు పాల్గొన్నారు. పది సూత్రాలు. ఒక విజన్ పేరిట డాక్యుమెంట్‌ను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు.

## బెడ్ రూమ్ లోకి వచ్చేస్తారా : అల్లు అర్జున్

హైదరాబాద్ పెన్ పవర్: ఇదేం అరెస్ట్ చేసే విధానం? నేరుగా బెడ్ రూమ్ లోకి వచ్చేస్తారా? చేయని తప్పుకు అరెస్ట్ చేస్తున్నారు! డ్రెస్ మార్చుకోవడానికి కూడా టైం ఇవ్వలేదు. ఇది మంచి పద్ధతి కాదు అని అల్లు అర్జున్ పోలీసులతో అన్నారు. భార్య స్నేహారెడ్డి కంట తడిపెట్టగా, ఆందోళన వద్దు ఏం కాదు అంటూ ఓదార్చారు. పోలీస్ కారులో అల్లు అరవింద్ కూడా కూర్చోగా, అర్జున్ తనను దింపేశారు. ఏం జరిగినా నేనే ఎదుర్కొంటా, నేనే ఫేస్ చేస్తా, మీరు దిగండి అంటూ తండ్రిని దించేసారు అల్లు అర్జున్. ఆయన తరువాత సొంత కారులో ఫాలో అయ్యారు

## మరోసారి ఎదురుకాల్పులు ఇద్దరు మావోయిస్టులు హతం

హైదరాబాద్ పెన్ పవర్: ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా భాష కూడా పోలీస్ స్టేషన్ పరిధిలోని నెంద్ర అటవీ ప్రాంతంలో శుక్రవారం ఉదయం మరోసారి ఎన్ కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. ఎదురుకాల్పులు చోటుచేసుకున్న చోట ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు. ప్రస్తుతం ఇంకా కాల్పులు కొనసాగుతున్నాయని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

# సంక్రాంతి నాటికి ఇందిరమ్మ ఇంటి మోడల్ హౌస్ నిర్మాణం పూర్తి.....

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- రాష్ట్రంలో 580 ఇందిరమ్మ ఇళ్ల మోడల్ హౌస్ నిర్మిస్తున్నాం
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలు యాప్ లో నమోదు
- ఇందిరమ్మ ఇళ్ల మోడల్ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మ పెన్ పవర్:: రాబోయే సంక్రాంతి నాటికి కూసుమంచి మండలంలో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి అవుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి కూసుమంచి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో 5 లక్షల రూపాయల అంచనా విలువతో చేపట్టనున్న ఇందిరమ్మ ఇళ్ల మోడల్ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడిచిన నేపథ్యంలో ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్, రాజధాని హైదరాబాద్ లో ఘనంగా ఉత్సవాలు జరుపుకున్నామని, ఇందులో భాగంగా రాబోయే నాలుగు సంవత్సరాలలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నెరవేర్చేందుకు డిసెంబర్ 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా యాప్ ప్రారంభించుకున్నామని అన్నారు.

ప్రభుత్వం ఏర్పడగానే చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 లక్షల మంది ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారని, వీటిలో అర్హులైన దరఖాస్తులను ఎంపిక చేసి మొదటి విడత ప్రభుత్వం మంజూరు చేసే నాలుగున్నర లక్షల ఇండ్ల క్రింద ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా పేదలు ప్రస్తుతం నివసించే గుడిసె, షెడ్డు, టార్పాలిన్ కవర్ ఇళ్ల ఫోటో తీసుకొని వివరాలు నమోదు చేయడం జరుగుతుందని, యాప్ లో నమోదు చేసిన వివరాల ప్రకారం బహు పేదలను ఎంపిక చేసి మొదటి విడత లబ్ది చేకూరుస్తామని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల క్రింద సొంత ఇంటి స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం 4 విడతలలో అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిల స్థాయికి చేరగానే లక్షా పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల సహాయం అందుతుందని, ప్రతి దశలో ఇంటి నిర్మాణ పురోగతి వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం నమూనాల నిర్మాణం కోసం మొదట డోర్నకల్ నియోజకవర్గంలోని ఎంపీడీవో కార్యాలయంలో శంకుస్థాపన చేయడం జరిగిందని, నేడు కూసుమంచి మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో మరో నమూనా ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని అన్నారు.

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 580 ఇందిరమ్మ మోడల్ హౌస్ ఇండ్లు నిర్మిస్తామని అన్నారు. సంక్రాంతి నాటికి కూసుమంచి మండల కేంద్రంలోని మోడల్ హౌస్ నిర్మాణం పూర్తవుతుందని అన్నారు.

మోడల్ హౌస్ ను పరిశీలించి తక్కువ ధరతో నాణ్యతతో ఇల్లు ఎలా కట్టాలో పేదలు పరిశీలించి వారి స్థలాలలో నిర్మించుకోవాలని మంత్రి సూచించారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, 3 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల వివరాలు సేకరణ జరిగిందని, డిసెంబర్ చివరి వరకు ప్రతి దరఖాస్తుదారుని వివరాలు సేకరణ పూర్తవుతుందని అన్నారు.

గతంలో దరఖాస్తు చేసుకొనని కుటుంబాలు ఉంటే ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు సమర్పించవచ్చని, గతంలో దరఖాస్తు చేసుకున్న వారు మరణిస్తే, ఆ కుటుంబ సభ్యులు దరఖాస్తు సమర్పించాలని మంత్రి తెలిపారు. వివిధ కారణాలు చూపి ప్రజలకు ఇండ్లు ఎగ్గొట్టే ఉద్దేశం ప్రజా ప్రభుత్వానికి లేదని, రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు తగ్గకుండా నిర్మించాలని ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సామాగ్రి ఎటువంటి ఇబ్బంది రాకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. పేదవాడి చిరకాల కోరిక సొంతింటి కలను నెరవేర్చే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి అన్నారు

=

# రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

ఖమ్మం పెన్ పవర్: అసెంబ్లీ పరిధిలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందే విధంగా అధికారులు, మంత్రి చర్యలు తీసుకోవాలి అని సి పి ఎం పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రెటరీ వై విక్రమ్ పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం అర్బన్ సి పి ఎం పార్టీ మండల కమిటీ సమావేశం సుందరయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీ ఆర్ ఎస్ పరిపాలన కాలంలో నిజాయితీగా ఇండ్లు స్థలాలు లేని వారికి న్యాయం జరగలేదు అని, ఇప్పుడు కొత్త కాంగ్రెస్ ప్రభుత్వంలో అయినా అర్హులకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లు పేరుతో 10 సంవత్సరాలు కాలయాపన చేశారని, ఖమ్మం అసెంబ్లీ పరిధిలో 15 వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చి చివరికి 3 వేల ఇళ్లు ఇవ్వలేదు అని ఆరోపించారు. ఇప్పుడు ఖమ్మం పరిధిలో 20 వేల మంది

ఇండ్లు స్థలాలు లేని వారు వున్నారు అని, సర్వే చేస్తే ఈ సంఖ్య మరింత పెరుగుతుంది అని తెలిపారు. రఘునాథ్ పాలెం లో ఇండ్లు స్థలాలు ఇస్తామని చెప్పి చివరికి ఆ స్థలాలు కోర్టు పరిధిలో వున్నాయి అని చెప్పి అధికారులు చేతులు దులుపుకున్నారు అని విమర్శించారు. ఇప్పుడు వెంటనే ఇంటి స్థలాలు లేని వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఐదు లక్షల పథకం పకడ్బందీగా సర్వే నిర్వహించి

అర్హులకు న్యాయం చేయాలని, రాజకీయాలకు అతీతంగా పేదలకు ఈ పథకం వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు ఎస్కె మీరా సాహెబ్, మండల కార్యదర్శి బి ఉపేంద్ర, నాయకులు గోవిందా, నాగేశ్వరరావు, మధు, శ్రీనివాసురావు తదితరులు పాల్గొన్నారు